

నవభూమి

తెలంగాణ

అనుబంధం

29 సెప్టెంబర్,2024 ఆదివారం పేజీలు:10

www.epaper.navabhoomi.in


### ఎస్సీ, ఎస్టీల చట్టాలపై

# అవగాహన కల్పించాలి

- అట్రాసిటీ కేసుల పరిహారం నిబంధనల ప్రకారం సకాలంలో అందించండి
- ఎస్సీ, ఎస్టీ పెండిగ్ కేసులు సమస్యలు పరిష్కరించాలి
- గౌతోజిగూడలో సహపంక్తి భోజనం ఏర్పాట్లు చేయాలి
- ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య



**మెదక్-నవభూమి:** ఎస్సి ఎస్టీ ల పై దాడులను అరికట్టాలని అలాగే పెండింగ్ లో ఉన్నా కేసులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా అధికారులను ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ఆదేశించారు. శనివారం మెదక్ జిల్లా కలెక్టర్ కార్యాలయం లో ల్యాండు, అట్రాసిటీ కేసులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఎస్సీ ఎస్టీ చైర్మన్ బక్కి వెంకటయ్య, కమిషన్ సభ్యులు రాంబాబు నాయక్,లక్ష్మీనారాయణ ,శంకర్,లు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీల చట్టాలపై అవగాహన కల్పించాలని, ఎస్సీ,ఎస్టీ ల పెండింగ్ కేసుల త్వరితగతిన పరిష్కరించాలని ,ఎస్సీ, ఎస్టీ లపై దాడులు అరికట్టలని, బాధితులకు నష్ట పరిహారం త్వరితగతిన అందించాలని,ప్రతి నెలలో పౌర హక్కుల దినోత్సవం జరుపాలని అధికారులను ఆదేశించారు. మెదక్ పట్టణం లో ఎస్సీ, ఎస్టీ దుకాణ సముదాయాలపై దృష్టి సారించాలని మెదక్ పట్టణంలో అంబేద్కర్ విగ్రహాన్ని తిరిగి పున:ప్రతిష్ట గావించాలన్నారు. అంబేద్కర్ విగ్రహాల దాడులను సహించేది లేదన్నారు. గౌతోజీగుడ లో జరిగిన సంఘటనలో వెంటనే నిందితులను అరెస్టు చేయాలని, అక్కడ సహపంక్తి భోజనం ఏర్పాటుచేయాలని అధికారులకు సూచించారు.

అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ చట్టాలను పగడ్బందీగా అమలు చేయడానికి జిల్లా యంత్రాంగ తరఫున విశేష కృషి చేస్తున్నట్లు ఇందుకుగాను సివిల్ రైట్స్ డే నిర్వహించి ప్రజల్లో అవగాహన పెంపొందించి తద్వారా చర్యలు తీసుకుంటు న్నామని తెలిపారు.సమావేశం లో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్,జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి,అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఎస్సీ అభివృద్ధి అధికారి పాల్గొన్నారు.



### దన్వాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో

# గుఱ్ఱం జాషువా జయంతి వేడుకలు

**కాటారం,సెప్టెంబర్ 28 నవభూమి ప్రతినిధి:** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దాన్వాడ లో మహాకవి గుఱ్ఱం జాషువా జయంతి వేడుకలను ఉపాధ్యాయులు,విద్యార్థులతో కలిసి ఘనంగా నిర్వహించారు.మహాకవి గుఱ్ఱం జాషువా జయంతిని పురస్కరించు కుని జాషువా చిత్రపటానికి పూల మాలలతో అలంకరణ చేశారు. నవయుగ కవిచక్రవర్తి,కవితా విశారధ,పద్మ భూషన్, మధుర శ్రీనాథ,కవి కోకిల అధునాతన పద్య శిల్పి, సాహితీ స్రష్ట,సమతా వాది,సమసమాజ సంక్షేమాన్ని దర్శించి,కాంక్షించిన ఆదర్శ అధ్యాపకులు,ఆధునిక పద్య సాహిత్యములో కవితా రస గంగా తరంగములను



సాహితీ క్షేత్రాలకు అందించి సస్య శ్యామలం గావించిన అభినవ సాహితీ భగీరథుడు గుఱ్ఱం జాషువా గారని కీర్తించడం జరిగినది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చినాల శ్రీనివాస్,వేముల శరత్ బాబు,గడ్డం.లక్ష్మయ్య, పర్వీన్,పంచగిరి సంధ్య,విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

### తొర్రూర్ పోలీస్ స్టేషన్‌ను

# సందర్శించిన జిల్లా ఎస్పీ

- డయల్ 100 ఫోన్ రాగానే స్పందించి ఘటనా స్థలానికి చేరుకొని బాధితులకు న్యాయం చేకూర్చాలి: జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్

**మహబూబాబాద్-నవభూమి :** ఈ రోజు మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ తొర్రుర్ సర్కిల్ పోలీస్ స్టేషన్‌ను శనివారం సందర్శించారు . పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలించి,పలు కేసుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్లోని అధికారులు,సిబ్బందికి పలు సూచనలు చేశారు.డయల్ 100 ఫోన్ రాగానే స్పందించి ఘటనా స్థలానికి చేరుకొని బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రజలకు అవగాహన కల్పిస్తూ నివారణా చర్యలు చేపట్టాలని తెలిపారు.సైబర్ నేరాల బారిన పడకుండా ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేయాలని తెలిపారు.అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.5%వా% అమలులో




భాగంగా పోలీస్ స్టేషన్ రికార్డులను ఒక క్రమ పద్ధతిలో అమర్చుకోవాలని తెలియజేసారు.వర్టికల్స్ వారీగా అధికారులు మరియు సిబ్బంది తమ విధులను బాధ్యతగా నిర్వర్తించాలని తెలిపారు.అనంతరం అధికారులు మరియు సిబ్బంది సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో తొర్రుర్ సీఐ జగదీష్, ఎస్.ఐలు ఉపేందర్, రామ్ జీ,ట్రైనీ ఎస్.ఐ కృష్ణ రెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సర్దుబాటు చేయాలి

- జీవో 25 సవరించిన తరువాతనే
- టిఆర్టిఎఫ్ జిల్లా అధ్యక్షులు ప్రణీద్ కుమార్

**మెదక్-నవభూమిప్రతినిధి:** జిల్లాలో జీవో నం 25 సవరణ తర్వాత నేఉపాధ్యాయుల సర్దుబాటు చేయాలని టిఆర్టిఎఫ్ మెదక్ జిల్లా అధ్యక్షులు మెంగర్తి ప్రణీద్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మెదక్ జిల్లా హవేలీ ఘన్పూర్ మండల పరిధిలోని టిఆర్టిఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన బదిలీలు మరియు పదోన్నతుల లో దాదాపుగా 90 శాతం మంది ఉపాధ్యాయులు స్థాన చలనం పొందారని. ఉపాధ్యాయులకు స్థానాలనుకేటాయించుటకు అవసరం ఉన్న పోస్టులను మాత్రమే కౌన్సిలింగ్ లో చూపించారని తద్వారా అవసరం ఉన్నచోటకే ఉపాధ్యాయులు బదిలీ ద్వారా మరియు పదోన్నతుల ద్వారా భర్తీ అయ్యారు. ఇప్పుడు ఉపాధ్యాయుల సర్దుబాటు పేరుతో పాఠశాలలోని ఉపాధ్యాయులను ఇతర పాఠశాలల కు కేటాయించాలనే ఉదేశాన్ని వారు తప్పు పట్టారు. జీవో నెంబర్ 25 ని సవరించి 20 మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుడు ఉండేలా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అసలే ఉపాధ్యాయుల కొరత ఉన్న ప్రస్తుత పరిస్థితులలో ఉన్న ఉపాధ్యాయులను సర్దుబాటు పేరుతో ఇతర పాఠశాలలో కేటాయిస్తూ వారి సొంత పాఠశాలల్లో బోధన కరువై పాఠశాలల మనుగడ భవిష్యత్తులో ప్రశ్నార్థకంగా మారుతుం దన్నారు. ప్రభుత్వ పాఠశాలలు పరిరక్షించాలంటె ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రభుత్వానికి గుర్తు చేశారు. ఉపాధ్యాయుల కొరత ఉన్న పాఠశాలల్లో నూతన ఉపాధ్యాయుల నియామకం చేయాలని డిమాండ్ చేశారు.నూతన నియామకలు చేపట్టేంతవరకు విద్య వాలంటీర్లను నియమించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి భైతి ఐలయ్య టిఆర్టిఎఫ్ నాయకులు శేఖర్, మధుసూదన్ పాల్గొన్నారు.



# యువత గుర్రం జాషువాను ఆదర్శంగా తీసుకోవాలి




**రామకృష్ణాపూర్-నవభూమి :** ఆకలిని, శోకాన్ని నిర్మూలించాలన్నదే జాషువా ధ్యేయమని అడ్వకేట్, తెలంగాణ బలహీనవర్గాల సంక్షేమ సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు రాజలింగు మోతే అన్నారు. శనివారం గుర్రం జాషువా జయంతి సందర్భంగా పట్టణంలోని ఆ సంఘం కార్యాలయంలో జాషువా చిత్రపటానికి పూలమాలవేసి, ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం రాజలింగు మాట్లాడుతూ వర్గ సంఘర్షణ, ఆర్థిక వ్యత్యాసాల నిర్మూలన, దోపిడి వర్గాల పై తిరుగుబాటును జాషువా రచనలలో నిండుగా ఉండేదని ఆయన తెలిపారు. అణిచివేతకు గురై ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొని సామాజిక దృక్పథంతో రచనలు చేసిన నవయుగ కవి చక్రవర్తి జాషువా అని ఆయన కొనియాడారు. యువత గుర్రం జాషువాను ఆదర్శంగా తీసుకొని, ఆయన లక్ష్యసాధన కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యుడు ఆసం లవ కుమార్ పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి యువజన ఉత్సవాలు



**మహబూబాబాద్-నవభూమి :** శనివారం ప్రభుత్వ జూనియర్ కళాశాల, మహబూబాబాద్ పట్టణంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి యువజన ఉత్సవాల కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొనీ జ్యోతి ప్రజ్వలన చేసిన లిజిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పోలిస్వామి వివేకానంద జయంతి ఉత్సవాల సందర్భంగా దేశవ్యాప్తంగా, జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయిలలో యువజన ఉత్సవాలు నిర్వహిస్తున్నారని, అందులో భాగంగానే జిల్లాలో కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు, 15 సంవత్సరాల నుండి 29 , సంవత్సరాల వయసు కలిగిన యువతీ, యువకులు ఈ పోటీలో పాల్గొనడం జరుగుతుందని, ఆరు విభాగాలలో ఫోక్ సింగింగ్, డాన్సింగ్, వ్యాసరచన పోటీలు, సోలో పర్ఫామెన్స్, లైవ్ కార్యక్రమాలు నిర్వహించి యువతలోని ప్రతిభను గుర్తించి రాష్ట్రస్థాయికి ఉత్తమ ప్రదర్శనలు పంపడం జరుగుతుందన్నారు, అనంతరం వైజ్ఞానిక ప్రదర్శనను తిలకించారు విద్యార్థిని విద్యార్థులు ప్రతిభను నైపుణ్యతలను వెలికి తీయాలని అందుకు అనుగుణంగా ఉపాధ్యాయులు విద్యా బోధనలు అందించాలన్నారు,ఈ కార్యక్రమంలో డిడి గ్రౌండ్ వాటర్ సురేష్, జిల్లా యూత్ వెల్ఫేర్ అధికారి అనిల్ కుమార్, డిఇఓ వి. రాజేశ్వర్, సైన్ అధికారి, సంబధిత అధికారులకు పాల్గొన్నారు.

# రహదారులపై చెట్లను తొలగించిన మాజీ ఉప సర్పంచ్




**కాటారం,సెప్టెంబర్ 28 నవభూమి ప్రతినిధి:** కాటారం మండల కేంద్రంలోని బొమ్మనవాడ కు వెళ్ళే రహదారి లో చెట్లు విపరీతంగా పెరిగి రహదారే ఏర్పడకుండా తయారైంది. ఇట్టి విషయాన్ని గ్రామ మాజీ ఉప సర్పంచ్ నాయిని శ్రీనివాస్ కు బొమ్మనవాడ కు చెందిన ప్రజలు తెలుపగా తక్షణమే స్పందించిన మాజీ ఉప సర్పంచ్ నాయిని శ్రీనివాస్ తన స్వంత ఖర్చులతో జేసిబి ని పిలిపించి నాలుగు గంటల వ్యవధి లోనే పనులు దగ్గరుండి చేయించి రహదారికి ఇరు వైపులా ఉన్న చెట్లు, పిచ్చి మొక్కలను తొలగించి, క్లియర్ చేయించాడు. బొమ్మనవాడ కు చెందిన ప్రజలు చెప్పిన వెంటనే స్పందించిన నాయిని శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలియజేసారు. పలువురు అభినందించారు.

## నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ గైక్వాడు వైభవ్ రఘునాథ్

# డ్రగ్స్‌పై అద్భుతమైన పాట ఆవిష్కరణ

## మీసాల రామన్నను వారి బృందాన్ని ఘనంగా సన్మానించిన జిల్లా ఎస్పీ








**వీపనగండ్ల-నవభూమి :** తెలంగాణ రాష్ట్రంని డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చాలని, అక్షయ్ రికార్డింగ్ స్టూడియో అధినేత మీసాల రామన్న యువతను చైతన్యం చేస్తూ, మాయలో పడొద్దు కొడుకా అని ఒక వీడియో చేయడం చాలా అద్భుతంగా ఉందని, నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ గైక్వాడు వైభవ్ రఘునాథ్ అన్నారు. శుక్రవారం నాడు జిల్లా ఎస్పీ కార్యాలయంలో పాటను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ,,, సమాజంలో యువత చెడు వైపు ప్రయాణిస్తున్నారని, డ్రగ్స్ మద్యంలకు బానిస కావద్దని, మీసాల రామన్న స్టూడియో ద్వారా చక్కటి పాట వచ్చింది అని, వారందరిని పిలిచి జిల్లా ఎస్పీ ఘనంగా సన్మానించారు. ఎస్పీ మరియు డి ఐ జి తో ఈ పాట గురించి మాట్లాడారని తెలిపారు. డ్రగ్స్ మాయలో పడొద్దు కొడుకా అనే పాటను ప్రతి ఒక్కరికి చేరే విధంగా పోలీసు యంత్రాంగం కృషి చేయాలని తెలిపారు. అక్షయ్ రికార్డింగ్ స్టూడియో ద్వారా ఇలాంటి సామాజిక మార్పు పాటలు మరెన్నో రావాలని ఎస్పీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ డిపార్ట్మెంట్ అడిషనల్ ఎస్పీ రాజేశ్వరరావు . డి.ఎస్.పి. శ్రీనివాస్ యాదవ్, కొల్లాపూర్ సిఐ మహేష్, నాగర్ కర్నూల్ జిల్లాలో ఉన్న డిఎస్పీలు. సిఐలు .ఎస్సైలతో పాటు, రచయిత ఉందే కోటీకృష్ణయ్య. నటీనటులు. సింగర్ . అక్కల సంధ్యారాణి, ఆనంద్, శ్రీనివాస్, రామకృష్ణ, బచ్చల కూర స్వామి, కల్మురిరాములు. మంతటి గోపి, విజయ్ కుమార్, బండారి స్వామి, తదితరులు పాల్గొన్నారు .

# బీఎస్ఇ స్మాల్‌క్యాప్ ఇండెక్స్‌లో మెర్క్యురీ ఈవి టెక్ లిమిటెడ్

MERCURY EV

**హైదరాబాద్, 28 సెప్టెంబర్ ( నవభూమి) :** విస్తృత శ్రేణి ఎలక్ట్రిక్ వాహనాల తయారీ వ్యాపారంలో నిమగ్నమైన ఈవి పరిశ్రమలో అగ్రగామిగా ఉన్న మెర్క్యురీ ఈవి టెక్ లిమిటెడ్ బిఎస్సి స్మాల్‌క్యాప్ ఇండెక్స్‌లో చేర్చబడింది. ఈ మైలురాయి పరిశ్రమలో వృద్ధి మరియు ఆవిష్కరణలకు కంపెనీ నిరంతర నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. బి ఎస్ ఈ స్మాల్‌క్యాప్ ఇండెక్స్‌లో భాగంగా, మెర్క్యురీ ఈవి టెక్ లిమిటెడ్ దాని వృద్ధి పథాన్ని మరింత మెరుగుపరుస్తుంది. ఈ గుర్తింపు ఎలక్ట్రిక్ వాహన సాంకేతికతను అభివృద్ధి చేయడానికి దాని వాటాదారులకు విలువను అందించడానికి కంపెనీ అంకితభావాన్ని నొక్కి చెబుతుంది. గతంలో కంపెనీ రూ. ఈక్విటీ షేర్ల ప్రిఫరెన్షియల్ ఇష్యూ ద్వారా 118.06 గరిష్టంగా రూ. కన్వర్టిబుల్ వారెంట్ల ప్రిఫరెన్షియల్ ఇష్యూ ద్వారా 362.25 కోట్లు. ప్రతిపాదిత కేటాయింపుల్లో ఎఫ్‌పిఐలు ఫోర్బ్స్ ఇఎమ్ఎఫ్, నెక్స్‌ప్యాక్ లిమిటెడ్, ఎమినెన్స్ గ్లోబల్ ఫండ్ పిసిసి, ఎజి డైనమిక్ ఫండ్స్ లిమిటెడ్. ఇతర హెచ్ ఎన్ వన్ కేటగిరీ ఇన్వెస్టర్లు ఉన్నాయి. మొత్తం నిధి రూ. సేకరించిన 480 కోట్లు వర్కింగ్ క్యాపిటల్, ఎలక్ట్రిక్ కార్ డెవలప్‌మెంట్, క్యాపిటల్ ఎక్స్‌పాన్షన్ మొదలైనవాటికి ఉపయోగించబడతా యి. ఈ నిధుల సేకరణ ఉత్పత్తి ఉత్పత్తిని పెంచుతుంది అలాగే కంపెనీ క్యూ3 నుండి వాహన విక్రయ సంఖ్యను చూడటం ఆసక్తికరంగా ఉంటుంది.

# చలో కలెక్టరేట్‌ను జయప్రదం చేయండి

**మహబూబాబాద్-నవభూమి :** వికలాంగులకు రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ముందు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని అక్టోబర్1 నిర్వహించే చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని వికలాంగులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఎన్ పి ఆర్ డి జిల్లా అధ్యక్షులు వర్రె బాలకృష్ణ కోరారు శనివారం రోజున ఎన్ పి ఆర్ డి ముఖ్య కార్యకర్తల సమావేశం స్థానిక కార్యాలయంలోనిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు బాలకృష్ణ హాజరై మాట్లాడుతూ అధికారంలోకి రావడానికి ముందు వికలాంగులకు పెన్షన్ పెంచుతామని చెప్పిన ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆ హామీని తుమ్మల తొక్కిందని తక్షణమే పింఛన్ పెంచాలని అదేవిధంగా వికలాంగులకు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించియాలని బస్సు పాసులు తక్షణమే ఇవ్వాలని రేషన్ కార్డులు అత్యుత్తమ కార్డు ఉచిత గ్యాస్ కల్పించాలని చట్టసభల్లో వికలాంగుల కు రిజర్వేషన్ సౌకర్యం కల్పించాలని అనేక సమస్యలతో సతమతం



అవుతున్న వికలాంగుల సమస్యలను పరిష్కరించాలని అదేవిధంగా స్థానిక సమస్యలను సమస్యలను పరిష్కరించాలని అక్టోబర్ 1వ తేదీన మంగళవారం నాడు వికలాంగుల చలో కలెక్టరేట్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు అర్వయ వెంకట్ ఇంకా రాష్ట్ర నాయకులు హాజరవుతున్నారు కావున ఈ కలెక్టరేట్ కార్యక్రమాన్ని వికలాంగులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు ఈ సమావేశంలో గౌరమ్మ ఉపేందర్ అప్పల బిక్ష మాదాసు నరేష్ యాకయ్య ఎల్లయ్య రాజు బాలు యాకమ్మ తదితరులు పాల్గొన్నారు

# జెడ్పిహెచ్ఎస్ మైదానంలో హైమాస్ట్ లైట్లను పునరుద్ధరించండి

## కౌన్సిలర్ చేపూరి హేమ సత్యనారాయణ



**చొప్పదండి-నవభూమి :** చొప్పదండి పట్టణ కేంద్రం లో ఉన్నటువంటి ఏకైక క్రీడామైదానం జెడ్ పి హెచ్ ఎస్ గ్రౌండ్ లో ఉన్న హైమాస్ట్ లైట్ టవర్ లను పునరుద్ధరించాలని మున్సిపల్ కమిషనర్ నాగరాజును కోరినట్లు నాలుగో వార్డ్ కౌన్సిలర్ చేపూరి హేమ సత్యనారాయణ తెలిపారు. పట్టణ పరిధిలో గల ఏకైక క్రీడామైదానం అయిన జడ్ పి హెచ్ ఎస్ మైదానం లో ప్రతినిత్యం ఉదయం, సాయంత్రం వందలాది మంది ప్రజలు వాకింగ్ , వ్యాయామం చేస్తున్నారని అన్నారు. గ్రౌండ్ లో నాలుగు హైమాస్ట్ లైట్ టవర్ లు ఉన్నప్పటికి కేవలం రెండు టవర్ లు మాత్రమే పనిచేస్తుండటం తో పూర్తిగా వెలుతురు లేకపోవడంతో వాకర్స్ ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. వెంటనే మిగతా వెలగని టవర్లను సత్వరమే పునరుద్ధరించాలని కోరారు.

# ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణాన్ని పూర్తి చేయాలి



**చొప్పదండి-నవభూమి :** చొప్పదండి పట్టణంలో 2022 ఫిబ్రవరిలో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో నిర్మింప తలపెట్టిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలని పట్టణ బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి పెద్దెల్లి అనిల్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన ఆగిపోయిన మార్కెట్ యార్డు పనులను పరిశీలించారు. పనులు ప్రారంభించి రెండేళ్ల అవుతున్న ఇప్పటికీ నిర్మాణం పూర్తి కాకపోవడం ఏమిటి అని ప్రశ్నించారు. మాంసం, కూరగాయల విక్రయాలు ఈ మార్కెట్ యార్డులో నిర్వహించాల్సి ఉండగా , నిర్మాణం పూర్తి కాకపోవడంతో ఎన్టీఆర్ చౌరస్తా వద్ద మాంసం విక్రయాలు చేపడుతున్నారు. దీంతో నిత్యం ప్రయాణికుల రద్దీతో పలుమార్లు ప్రమాదాలు జరిగాయని అన్నారు. అలాగే ప్రతి శుక్రవారం మున్సిపల్ కార్యాలయం రోడ్డులో నిర్వహిస్తున్న కూరగాయల మార్కెట్ తో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకుని ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డ్ నిర్మాణ పనులు పూర్తి చేయాలని కోరారు.

# బాల్య వివాహాలు నిర్మూలించాలి



**మహబూబాద్-నవ భూమి :** కైలాస్ సత్యార్థి చిల్డ్రన్ ఫౌండేషన్ షేర్ ఎన్జీవో. మహబూబాద్ జిల్లా ఆధ్వర్యంలో తస్మాత్ జాగ్రత్త పోస్టర్ ఆవిష్కరించిన ఎస్సై సురేష్ మాట్లాడుతూ బాల్య వివాహాల చేసినా బాల కార్మికులను పనిలో పెట్టుకున్న చట్టపరమైన చర్యలు ఉంటాయని శనివారం నర్సింహులపేట .మండలం ఎస్సై సురేష్ గారు మాట్లాడారు .బాల్య. వివాహాలు లేని భారత్ దేశాన్ని బాలా కార్మికులు లేని భారతదేశాన్ని.నిర్మిద్దాం పిల్లలు కు ఎలాంటి ఇబ్బందులు ఉన్నా టోల్ ఫ్రీ నెంబర్లకు ఫోన్ చేయాలని అవగాహన చేయడం జరిగింది 1098 100 181. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ .శ్రీలత. కమ్యూనిటి మొబిలైజర్ చిత్తారి సోమన్న.పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## పట్టణ పోలీస్ స్టేషన్‌లో సిపి

# ఆకస్మిక తనిఖీలు




**రామకృష్ణాపూర్-నవభూమి :** పట్టణ పోలీస్ స్టేషన్‌లో రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ శనివారం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను సందర్శించి పోలీస్ స్టేషన్ సిసిసి పిటిషన్ ల వాటి రికార్డ్ లను తనిఖీ చేశారు. సిబ్బంది పనితీరు, నమోదు చేయబడిన కేసులలో ప్లాన్ ఆఫ్ యాక్షన్, ప్రజలతో, ఫిర్యాదుదారులతో ఎలా ప్రవర్తిస్తున్నారు, మిస్సింగ్ క్రైమ్ కేసులలో ఆధారాలు సేకరణ, ఫిర్యాదులు అందిన వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని ఎస్ఓపి ప్రకారం విచారణ, ఆధారాలను, సాక్ష్యాలను సేకరించడం ప్రధానమైన సాక్షులతో వెంటనే మాట్లాడి వివరాలు సేకరించాలని సూచించారు. స్టేషన్ రికార్డ్స్ తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ పరిధి భౌగోలిక పరిస్థితులు, లా అండ్ ఆర్డర్ ఇష్యూస్, రాబోయే పండుగల సమయంలో బందోబస్తు ఏర్పాటు, కాలనీ, గ్రామాల్లో ఎలాంటి నేరాలు అధికంగా జరుగుతున్నాయనే తదితర అంశాలను ఎస్ఐ రాజశేఖర్ ను అడిగి తెలుసుకున్నారు.బ్లూ కోల్ట్స్, పెట్రో కార్ సిబ్బంది రాత్రి సమయంలో రౌడీ షీటర్స్ కేడి లు, డిసి లు, సస్పెక్ట్ షీట్స్ ల ఇళ్లను, పాయింట్ బుక్స్ లను తప్పనిసరిగా తనిఖీ చేయాలని సూచించారు. పోలీస్ సిబ్బంది వివరాలు, వారు చేస్తున్న విధులు, పని తీరు, వారికీ ఏదైనా సమస్యలు ఉన్నాయా అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితుల పిర్యాదుల విషయం లో వెంటనే స్పందించి విచారణ చేపట్టి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని సూచించారు. మహిళలు, పిల్లలు, సీనియర్ సిటిజెన్ లతో మర్యాదగా మాట్లాడాలి ప్రవర్తించాలని అన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించి ప్రజల సమస్యలు, పిర్యాదులు తెలుసుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించాలని అన్నారు. గంజాయి,మత్తు పదార్థాల సరఫరా, విక్రయం, అక్రమ రవాణా, సేవించడం వంటి వాటిపై, అసాంఘిక కార్యకలాపాలపై నిరంతర నిఘా ఉంచాలని అధికారులకు సూచించారు. బ్లూ కోల్ట్స్ సిబ్బంది డయల్ 100 కాల్స్ కి వెంటనే స్పందించి సంఘటన స్థలంకి త్వరగా చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్, బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్ , స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, మందమర్రి సీఐ శశిధర్ రెడ్డి , ఎస్ఐ రాజశేఖర్ ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం రైతులను రాజు చేయడమే

# లక్ష్యంగా పనిచేస్తుంది

### జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు జంషెడ్పూర్ మాజీ సర్పంచ్ మహమ్మద్ నూరుద్దీన్





**వికారాబాద్-నవభూమి :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి రైతన్నలను రాజులుగా చేయాలని తపనతో పనిచేస్తున్నారని దసరా నాటికి రైతుల ఖాతాల్లో ఎక్కడాకు 15000 మొదట దఫా 7500 చెల్లించిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కుతుందని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు జంషెడ్పూర్ మాజీ సర్పంచ్ మహమ్మద్ నూరుద్దీన్ పేర్కొన్నారు శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీల ను పకడ్బందీగా అమలు పరుస్తూ అభివృద్ధి పథంలో పైనిస్తుందన్నారు రైతులకు ఇప్పటికే రెండు లక్షల రూపాయల రుణమాఫీ 500 కి వంట గ్యాస్ ఉచిత బస్సు ప్రయాణం 200 యూనిట్ల ఉచిత విద్యుత్ రాజు ఆరోగ్య శ్రీ పథకం ద్వారా పది లక్షల మేర కార్పొరేట్ వైద్యం సౌకర్యం కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కింది అన్నారు రేషన్ కార్డు లేకున్నా అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ గృహాలు ఐదు లక్షల రూపాయలతో నిర్మించి ఇస్తామని త్వరలో ఇళ్ల నిర్మాణం కూడా ప్రారంభిస్తామని ఆయన అన్నారు ప్రతిపక్షాలు లేనిపోని ఆరోపణలు మానుకొని పనిచేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి సలహాలు సూచనలు ఇచ్చి సహకరించాలని ఆయన సూచించారు రైతు భరోసా నిధులు దసరా లోపు రైతుల అకౌంట్లో నేరుగా పడతాయని దళారుల వ్యవస్థ లేకుండా చర్యలు తీసుకుంటున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం ఒకటే అన్నారు స్థానిక శాసనసభ్యులు తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ నేతృత్వంలో వికారాబాద్ ప్రాంతం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు

# తూర్పులో రౌడీ రాజ్యం

**నవభూమి :**మంత్రి అనుచరుడు, మాజీ రౌడీషీటర్ దందాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. మంత్రి అండతో రెచ్చిపోతూ పోలీసు అధికారులు, కొంతమంది రౌడీలను కోటరీగా పెట్టుకొని ప్రతిరోజూ ఉదయం వరంగల్ నగరంలోని అతడి ఇంటి వద్ద, సాయం త్రం నగర శివారులోని గెస్ట్‌హౌస్‌లో సెటిల్‌మెంట్లు చేస్తున్నట్లు తెలుస్తున్నది. వివాదాస్పద భూములు, డివిజన్లవారీగా తన అనుచరులు,

నవభూమి



# జాతీయ స్థాయి పోటీలకు ట్రైబల్ విద్యార్థులు

## జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైనా కాటారం ట్రైబల్ వెల్ఫేర్ గురుకులం విద్యార్థులు



**కాటారం–నవభూమి**,: సెప్టెంబర్ 14 వ తేది నుండి 16 వ తేది వరకు వరంగల్ జిల్లా జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో తెలంగాణ రాష్ట్ర హ్యాండ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్స్ హ్యాండ్ బాల్ చాంపియన్షిప్ పోటీలు నిర్వహించారు.అందులో కరీంనగర్ జట్టు తరుపున కాటారం గురుకులం క్రీడాకారులు బి.అజయ్ ఎల్.చరణ్ ఇద్దరు క్రీడాకారులు అత్యంత ప్రతిభ కనబరిచి అక్టోబర్ 2 వ తేది నుండి 5 వ తేది వరకు తెలంగాణ లోని హైదరాబాద్ లో జరిగే జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికయినట్లు తెలంగాణ హ్యాండ్బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్యామల పవన్ కుమార్,ఉమ్మడి కరీంనగర్ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు వీర్ల వెంకటేశ్వర రావు,బాసర వేణి లక్ష్మణ్,ఉమ్మడి జిల్లా సంయుక్త కార్యదర్శి ఎన్.ప్రభాకర్ లు తెలిపారు.వీరి ఎంపిక పట్ల కలశాల ప్రిన్సిపాల్ బి.లాలు, వైస్ ప్రిన్సిపాల్ ఎచ్.రాజేందర్, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ మాధవి,పిడి మహేందర్,పిఈటి శ్రీనివాస్,కోచ్ వెంకటేష్, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేసి శుభాకాంక్షలు తెలిపారు.

# సామాజిక సేవకు శ్రీనివాసుల గ్రూపు ఏర్పాటు

**చొప్పదండ్–నవభూమి** :సామాజిక సేవా కార్యక్రమాల నిర్వహణ కోసం ఆచార్య శ్రీనివాస దైవజ్ఞ , కరీంనగర్ కు చెందిన వూట్కూరి శ్రీనివాసరెడ్డి" శ్రీనివాసు"ల వాట్సప్ గ్రూపును ఏర్పాటు చేశారు. కరీంనగర్, మంకమ్మ తోట, వెంకటేశ్వర ఆలయంలో శనివారం శ్రీనివాస మిత్రుల ఆత్మీయ సమ్మేళనం పేరుతో సమావేశం నిర్వహించి పలు తీర్మానాలు చేశారు. శ్రీనివాస మిత్రుల సేవా సంస్థ (ట్రస్ట్) ఏర్పాటు చేయడం,సామాజిక సేవా కార్యక్రమాల నిర్వహణ ఉంటుందని తెలిపారు.గ్రామ, జిల్లా, రాష్ట్ర స్థాయిలో శ్రీనివాసుల మహా సభ నిర్వహణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తీర్మానించారు. సంవత్సరంలో ఒకరోజు తిరుపతి యాత్ర, సంవత్సరంలో మూడు సార్లు శ్రీనివాసుల రక్తదాన శిబిరం ఏర్పాటు చేయటానికి ప్రతిపాదించారు. హిందూ ధర్మ పరిరక్షణకు శ్రీనివాసులు కృషి చేస్తారని తెలిపారు.శ్రీనివాస గ్రూప్ కమిటీ అధ్యక్షుడు, సభ్యుల నియామకం ఉంటుందని పేర్కొన్నారు. శ్రీనివాసుల కుటుంబ సభ్యుల పుట్టిన రోజు, పెళ్లి రోజు లాంటి వేడుకల్లో పేద పిల్లలకు పుస్తకాలు, అంధులకు, వృద్ధులకు పళ్ళు, భోజనం, పులిహోర వితరణ తదితర కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు.



# వికారాబాద్ జిల్లా నూతన గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా రాజేష్ రెడ్డి



**వికారాబాద్–నవభూమి** : వికారాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ నూతన చైర్మన్గా కొడంగల్ నియోజకవర్గానికి చెందిన బొమ్మరాసిపేట మండలంకు చెందిన రాజేష్ రెడ్డి నియామకం అయ్యారు గత ప్రభుత్వంలో తాండూర్ ప్రాంతానికి చెందిన ఇద్దరు గౌడ కులస్తులు చైర్మన్లుగా కొనసాగాడు ప్రస్తుతం రెడ్డి వర్గానికి చెందిన రాజేష్ రెడ్డిని యమించినట్లు ప్రభుత్వం ప్రకటించింది నూతన గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేష్ రెడ్డి ని జిల్లాలోని ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పూల బొకేలతో ఫ్యాలువలతో ఘనంగా సన్మానించారు.

# బతుకమ్మ పండుగ ఏర్పాట్లపై సమీక్ష



**చొప్పదండ్–నవభూమి** : చొప్పదండి మున్సిపల్ సాధారణ సమావేశంలో బతుకమ్మ పండుగ సందర్భంగా శనివారం పలు తీర్మానాలను ఆమోదించారు. కుడి చెరువు కట్ట, బ్రాహ్మణ కుంట తదితర బతుకమ్మ ఘాట్ల వద్ద నిమజ్జనానికి తగు ఏర్పాట్లకై తీర్మానించారు. పారిశుద్ధం,దోమల నివారణ కోసం మొబైల్ స్ప్రే మిషన్ కొనుగోలుకు సమావేశం ఆమోదం తెలిపింది. కాగా స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కార్యాలయంలో ప్లాస్టిక్ వస్తువులను నిషేధించారు. కుడి చెరువు ప్రాంతం వద్ద శుభ్రం చేశారు. సమావేశంలో చైర్మన్ నీరజ కమిషనర్ నాగరాజు వైస్ చైర్మన్ విజయలక్ష్మి కౌన్సిలర్లు కొట్టే అశోక్, మాదూరి శ్రీనివాస్, మహేశుని సంధ్య, చేపూరి హేమ, బిజిలి అనిత, రాజన్నల ప్రణీత, కొత్తూరు మహేష్, కొత్తూరు స్వతంత్ర భారతి ,పెరుమాండ్ల మానస, నలమాచు జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నాయకుడి భౌతికాయానికి జర్నలిస్టుల నివాళులు

**కురవి–నవభూమి** : గుండెపోటుతో మృతి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఎడ్ల వెంకన్న భౌతికాయానికి శనివారం కురవి మండల జర్నలిస్టులు నివాళు లు అర్పించారు. ఎడ్ల వెంకన్న ఆయన గ్రామంలో ప్రజలకు అనేక సేవలు చేశారని గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు ఆయన భౌతికయానికి నివాళులర్పించారు, వెంకన్న మృతితో ఆ గ్రామం శోకసంద్రంలో మునిగిపోయింది. నివాళులు అర్పించిన వారిలో మహబూబాబాద్ జిల్లా టీయూడబ్ల్యూజే ఐజేయు దాడుల నియంత్రణ కమిటీ కో కన్వీనర్ సహదేవ బేత మల్ల, మండల ప్రధాన కార్యదర్శి తేజవత్ ప్రమోద్ నాయక్, ఉపాధ్యక్షుడు గండమల్ల రోశయ్య, యూనియన్ సభ్యులు శ్రీనివాస్, శ్రీశైలం, ఉపేందర్, నాగేశ్వరరావు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# పోలీస్ అమరుల త్యాగాలు మరువలేనివి

## సిఐ ప్రకాష్ గౌడ్



**చొప్పదండ్–నవభూమి**:పోలీస్ అమరుల త్యాగాలు మరువలేనివని చొప్పదండి సిఐ ప్రకాష్ గౌడ్ అన్నారు. చొప్పదండి పట్టణంలోని సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల బాలికల కళాశాలలో శనివారం పోలీస్ అమరుల త్యాగాలు అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులను ప్రశంస పత్రాలను అందజేసి మాట్లాడారు. పోలీసుల పనితీరు, దేశ రక్షణ సమాజంలో పోలీసుల పాత్ర విద్యార్థి దశలో అర్థం కావాలనే ఆలోచనతో వ్యాసరచన పోటీలను తమ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించామని తెలిపారు. పోలీసులు 24 గంటలు విధులను నిర్వర్తిస్తారని గుర్తు చేశారు. కుటుంబాలకు దూరంగా ఉంటూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల సాధన కోసం చట్టాన్ని పరిరక్షించడం కోసం పోలీస్ శాఖ కృషి చేస్తుందని అన్నారు. పోలీసులు లేని సమాజాన్ని ఊహించుకోలేమని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి చట్టాన్ని పరిరక్షించడం కోసం వారి వంతు కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు. విజేతలకు ప్రశంస పత్రాలను అందజేసి వారిని ప్రత్యేకంగా అభినందించారు. ఎస్సై గొల్లపల్లి అనూష, ప్రిన్సిపల్ ఎల్ స్వాతి, వైస్ ప్రిన్సిపల్ పద్మజ, దీప్తి పాల్గొన్నారు.

# మెదక్‌లో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో భగత్ సింగ్117వ జయంతి వేడుకలు



**మెదక్–నవభూమి** : నేటి యువత భగత్‌సింగ్ స్ఫూర్తితో ముందుకు సాగాలని ఏఐఎస్ఎఫ్ మెదక్ జిల్లా అధ్యక్షులు ఆశ రాజు,ప్రధాన కార్యదర్శి దినాకర్ లు పిలుపునిచ్చారు. శనివారం భగత్ సింగ్117వ జయంతిని పురస్కరించుకుని ఏఐఎస్ఎఫ్ మెదక్ జిల్లా అధ్యక్షులు ఆశ రాజు ,జిల్లా కార్యదర్శి దినకర్ ల ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల లో భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆశ రాజు మాట్లాడుతూ ,భగత్‌సింగ్ చదువుతున్న రోజుల్లోనే జులియన్ వాలాబాగ్ దుర్ఘటనతో చలించిపో యారని గుర్తు చేశారు.దేశస్వాతంత్ర్యం కోసం 23 సంవత్సరాలకే ప్రాణత్యాగం చేసి ఇంక్విలాబ్ జిందాబాద్ నినాదాన్ని ఈ ప్రపంచానికి పరిచయం చేసిన గొప్ప వ్యక్తి అని అన్నారు. భగత్‌సింగ్ స్ఫూర్తితో ప్రైవేటీకరణకు వ్యతిరేకం గాపోరాడాలని పిలుపునిచ్చారు. భగత్ సింగ్ జీవిత చరిత్ర ను పాఠ్యాంశాల్లో చేర్చాలనీ వారు డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్.జిల్లా ఉపాధ్యక్షులు పాపయ్య, రాజు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# తుది ఫోటో ఓటర్ జాబితా ప్రచురణ

**చొప్పదండ్–నవభూమి** : గ్రామ పంచాయతీల ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా తుది ఫోటో ఓటర్ జాబితా ప్రచురణ పూర్తయిందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి వేణుగోపాల రావు తెలిపారు. చొప్పదండి మండలంలోని 16 గ్రామ పంచాయతీలు, మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు కార్యక్రమం పూర్తయిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి కే.హరి పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యలను ఏఈ దృష్టికి తీసుకెళ్లిన కాంగ్రెస్ మండల కమిటీ యూత్ జనరల్ సెక్రెటరీ



**భీమారం-నవభూమి :** భీమారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొత్తపల్లి మోహన్ రెడ్డి నేతృత్వంలో ఎల్కేశ్వరం, ఎల్బీ పెట్ ,కొత్తపల్లి,పోలంపల్లి, గ్రామాల్లో వున్న విద్యుత్ సమస్యల గురించి ఏ ఈ శంకర్ తో మాట్లాడారు, సమస్యలనూ త్వరగా పరిష్కరించాల్సిందిగా ప్రజలకు విద్యుత్ సమస్యలతో ఇబ్బందులు రాకుండా చూడాలని ఏ ఈ కి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ప్రెసిడెంట్కొత్తపల్లి మోహన్ రెడ్డి,యూత్ జనరల్ సెక్రటరీ అరకాల రమేష్,నిట్టురి సందీప్,అన్నమొల్ల అశోక్,ముంజం శ్రావణ్ లు పాల్గొన్నారు.

# అభివృద్ధికి మారుపేరు ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ హరిసింగ్ నాయక్



**బాలానగర్ - నవభూమి :** కేవలం ఎనిమిది నెలల పాలనలో జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపడుతున్నారని బాలానగర్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ హరిసింగ్ నాయక్ కొనియాడారు. జడ్చర్ల నియోజకవర్గం లోని బాలానగర్, రాజాపూర్, నవాబుపేట, ఊరుకొండ పేట, మిడ్జిల్ తదితర మండలలకు అధిక ప్రాధాన్య ఇచ్చి అన్ని గ్రామాలను, తాండాలను అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. నియోజకవర్గం లోని మండలాలకు ఇండోర్ స్టేడియం, ఆర్ అండ్ బీ పంచాయతీరాజ్ శాఖల కోట్ల రూపాయలు విలువచేసే రోడ్లు మంజూరు చేస్తున్నారని తెలిపారు. ఇతర మండలాల కంటే జడ్చర్ల నియోజకవర్గం లోని మండలాలను అభివృద్ధి చేసేందుకు ఎమ్మెల్యే కృత నిశ్చయంతో పాటు పడుతున్నారని కొనియాడారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు బూట్లను సైతం ఉచితంగా పంపిణీ చేసి తన మానవత్వాన్ని చాటుకుంటున్నారని వెల్లడించారు. ఇచ్చిన హామీ మేరకు అవసరమైన నిధులను తీసుకొచ్చి మండలాలను, గ్రామాలను, తండాలను అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్నారని తెలిపారు. గత పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వంలో అన్ని రంగాలను నిర్వీర్యం చేశారని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పెద్ద ఎత్తున నిధులు కేటాయించి అభివృద్ధి పరుస్తున్నారని హరిసింగ్ నాయక్ ప్రశంశించారు.

# వరంగల్ కలెక్టర్‌కు అవార్డు

**వరంగల్-నవభూమి :** యువ టూరిజం క్లబ్‌ల ఏర్పాటులో వరంగల్ జిల్లాను రాష్ట్రంలోనే 2వ స్థానంలో నిలిపినందుకు కలెక్టర్ సత్య శారదకు అవార్డు దక్కింది. శుక్రవారం హైదరాబాద్ గచ్చిబౌలిలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు చేతులమీదుగా ఆమె అవార్డు అందుకున్నారు.తనకు అవార్డు రావడంపై కలెక్టర్ హర్షం వ్యక్తం చేశారు. జిల్లాలోని యువ టూరిజం క్లబ్‌ల నమోదుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టడం వల్ల ద్వితీయ స్థానం సాధించామన్నా రు. నిరాదరణకు గురైన 14 ఆలయాలను గుర్తించి, వాటి పునరుద్ధరణకు ప్రణాళికులు చేయనున్నట్లు తెలిపారు. పర్యాటకం, సంస్కృతీ సంప్రదాయాలు, వారసత్వ సంపదపై విద్యార్థుల కు అవగాహన కల్పించడంతో పాటు పర్యాటక రంగానికి పెద్దపీట వేస్తామన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల

# అప్రమత్తంగా ఉండాలి

- పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే సీజనల్ వ్యాధులు దరిచేరవు
- కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్.మౌనిక
- గోపాలపూర్ గ్రామంలో ఉచిత ఆరోగ్య వైద్య శిబిరం
- అంకుశాపూర్‌లో స్వచ్ఛత హి సేవ కార్యక్రమంపై గ్రామస్థులకు అవగాహన





**కాటారం-నవభూమి :** కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల రేగులగూడెం గ్రామ పంచాయతీ పరిది లోని గోపాలపూరు గ్రామంలో శనివారం రోజున ఉచిత ఆరోగ్య వైద్య శిబిరం ఏర్పాటు చేసి అవసరం ఉన్న వారికి మందులు పంపిణీ చేసారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని,మురికి గుంటలలో నీరు నిలువ లేకుండ చూసుకోవాలని,దోమలు రాకుండా మెస్ డోర్ లు పెట్టుకోవాలని,సీజనల్ వ్యాధులు డెంగ్యూ,మలేరియా,కలరా,చికెన్ గున్యా,టైఫాయిడ్ లాంటి వ్యాధులు రాకుండా అప్రమత్తంగా ఉండాలని అవగాహన కల్పించారు. ఇంటి పరిసరాల్లో కొబ్బరి బోండాలు, ప్లాస్టిక్ కవర్లు,పాత టైర్లు,లేకుండా ఎప్పటి కప్పుడు శుభ్రం చేసుకోవాలని తెలిపారు.వారం లో శుక్ర,మంగళ వారాలు డ్రై డే కార్య క్రమాలు నిర్వహించాలని సూచించారు.త్రాగు నీటిని కాచి వడబోసిన తర్వాతనే త్రాగాలని,జ్వరం వచ్చిన వెంటనే ఆరోగ్య కార్యకర్తను గాని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను గాని సంప్రదించాలని సూచించారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో అన్ని రకాల జ్వరాలకు రక్త పరీక్షలు ఉచితంగానే చేయ బడుతాయని, ప్రజలందరూ ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసు కోవాలని పేర్కొన్నారు.స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో బాగంగా ఆంకుశాపూర్ గ్రామంలో ర్యాలీ నిర్వహించి,ప్రజలకు అవగాహన కల్పించారు.స్వచ్ఛత హి సేవ పక్షోత్సవాల సంధర్భంగా గ్రామంలో డ్రై డే నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏంఎల్‌ఏచ్ పి వందన,హెల్త్ సూపర్ వైజర్ సరళ,హెల్త్ అసిస్టెంట్ లు టి.సమ్మయ్య, కాపర్తి రాజు, అంకుశాపూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి నవ్య,ఏఎన్‌ఎం లు పి.రజిత,కె.రజిత, ఆశా వర్కర్ లు సరిత,సంధ్య,జ్యోతి,లక్ష్మీ,గ్రామ పంచాయతీ సిబ్బంది,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రైతులతో మహాజనసభ

## రెండు లక్షల రూపాయలు రుణమాఫీ ప్రతి రైతుకు జరగాలి




**నర్సాపూర్-నవభూమి :** పట్టేదారుపాసుపుస్తకం ఉండి వ్యవసాయ సహకార సంఘంలో రుణమాఫీ పొందిన ప్రతి రైతుకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ జరగాలని రైతులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శనివారం నాడు కొల్చారం మండల పరిధిలోని రంగంపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలోని గ్రామాల రైతులతో మహాజనసభ నిర్వహించారు ఈ సందర్భంగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్( డి సి ఎం ఎస్) వై చైర్మన్ అరిగే రమేష్ కుమార్ మాట్లాడుతూ సహకార సంఘం కోటి రూపాయలు ఉన్న టర్నోవర్ ను ఆరు కోట్ల రూపాయల వరకు అభివృద్ధి చేసినట్లు ఆయన తెలిపారు రైతులకు ఇబ్బందులు కలగకుండా సహకార పరపతి సంఘం ద్వారా రైతులకు అవసరమైన మేరకు యూరియా పాస్ పెట్ ఎరువులను నాణ్యమైన ధరలకు అందజేస్తున్నామని వెల్లడించారు రంగంపేట ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘం స్థిరాస్తులు చాలా వరకు ఉన్నందున వాటిని కాపాడుకోవడానికి ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని సంఘ సభ్యుల నిర్ణయం మేరకు ఫెన్సింగ్ ఏర్పాటుకు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు ప్యాడి సీజన్లో రైతుల సౌకర్యార్థం గ్రామాలలో ఎక్కువ మొత్తంలో ధాన్యం తూకం మిషన్ లను ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని వెల్లడించారు రంగంపేట సహకార సంఘంలో రుణాలు పొందిన కొందరు రైతులకు ప్రభుత్వం చెప్పిన విధంగా రుణమాఫీ జరగలేదని రుణమాఫీ జరగని రైతులందరికీ రుణమాఫీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో సీఈఓ నవీన్, సహకార సంఘము ఉపాధ్యక్షులు మోత్కు మల్లేశం, డైరెక్టర్లు ప్రవీణ్ రెడ్డి, జనార్ధన్ గౌడ్, దుర్గేష్ గౌడ్, మాందాపురం సాయిలు, ఆకుల రాములు, సంగమేశ్వర్ రెడ్డి, సమన్వయ శాఖ మాజీ మండల శాఖ అధ్యక్షులు భూపాల్ రెడ్డి, రాజా గౌడ్, సిబ్బంది బీరప్ప తదితరులు పాల్గొన్నారు



# జడ్చర్ల నియోజకవర్గం అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి

## అభివృద్ధికి మారుపేరు ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ భద్రు నాయక్



**బాలానగర్ – నవభూమి :** కేవలం ఎనిమిది నెలల పాలనలో జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపడుతున్నారని బాలానగర్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఎస్టీ సెల్ అధ్యక్షులు భద్రు నాయక్ కొనియాడారు. జడ్చర్ల నియోజకవర్గం లోని బాలానగర్, రాజాపూర్, నవాబుపేట, ఊరుకొండ పేట, మిడ్జిల్ తదితర మండలలకు అధిక ప్రాధాన్య ఇచ్చి అన్ని గ్రామాలను, తాండాలను అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. నియోజకవర్గం లోని మండలాలకు ఇండోర్ స్టేడియం, ఆర్ అండ్ బీ పంచాయతీరాజ్ శాఖల కోట్ల రూపాయలు విలువచేసే రోడ్లు మంజూరు చేస్తున్నారని తెలిపారు. ఇతర మండలాల కంటే జడ్చర్ల నియోజకవర్గం లోని మండలాలను అభివృద్ధి చేసేందుకు ఎమ్మెల్యే కృత నిశ్చయంతో పాటు పడుతున్నారని కొనియాడారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు బూట్లను సైతం ఉచితంగా పంపిణీ చేసి తన మానవత్వాన్ని చాటుకుంటున్నారని వెల్లడించారు. ఇచ్చిన హామీ మేరకు అవసరమైన నిధులను తీసుకొచ్చి మండలాలను, గ్రామాలను, తండాలను అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్నారని తెలిపారు. గత పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వంలో అన్ని రంగాలను నిర్వీర్యం చేశారని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పెద్ద ఎత్తున నిధులు కేటాయించి అభివృద్ధి పరుస్తున్నారని భద్రు నాయక్ ప్రశంశించారు.

# మండల కేంద్రంలో ఘనంగా గుర్రం జాషువా జయంతి వేడుకలు



**కాటారం–నవభూమి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలో జయశంకర్ సారస్వత సమితి ఆధ్వర్యంలో మహాకవి గుర్రం జాషువా జయంతి వేడుకలు శనివారం మధ్యాహ్నాం ఘనంగా నిర్వహించారు.మొదటగా గుర్రం జాషువా చిత్ర పటానికి పూల మాలలతో అలంకరణ చేసి,వారి సేవలను గుర్తు చేశారు.ఈ సందర్భంగా జయశంకర్ సారస్వత సమితి వ్యవస్థాపకులు గడ్డం.లక్ష్మయ్య మాట్లాడుతూ నవయుగ కవి,చక్రవర్తి, కవితా విశారధ,పద్మ భూషన్,మధుర శ్రీనాథ,కవి కోకిల,అధునాతన పద్య శిల్పి,సాహితీ స్రష్ట, సమతా వాది,సమ సమాజ సంక్షేమాన్ని దర్శించి,కాంక్షించిన ఆదర్శ అధ్యాపకులని,ఆధునిక పద్య సాహిత్యము లో కవితా రస గంగా తరంగములను సాహితీ క్షేత్రాలకు అందించి సస్య శ్యామలం గావించిన అభినవ సాహితీ భగీరథుడు గుఱ్ఱం జాషువా అని తమ పద్య కవితలో కీర్తించడం జరిగినది.గౌరవ సమూహ ఉపాధ్యాయులు,పద్య కవులైన బోనాల శ్రీశైలం ప్రసంగిస్తూ జాషువా ని పద్య కవితలో అభివర్ణిస్తూ..కులము కన్న గుణము గుర్రము జాషువా గొప్పదంటు జెప్పెమెప్పుగాను అని గానం చేస్తూ ప్రసంగించాడు.కవిత,రచయిత,పుల్లూరి నాగేశ్వర్ తన పద్య కవితలో జాషువా ఉన్నత సాహితీ వైభవాన్ని ఉటంకిస్తూ...కవి కులమున వెలిగె రవి గయిలను అని జాషువా సాహిత్య విశిష్టతను గానం చేశారు.అడప శ్యామ్ మాట్లాడుతూ జాషువా చే రాయ బడిన పద్యాలను రాగ యుక్తంగా ఆలపించి గానంచేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, కవులు,రచయితలైన కట్కూరి సత్యనారాయణ, మోహన్,సుమన్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.



## డాక్టర్ బొజ్జ విజయభారతి అనారోగ్యంతో

# 84 సంవత్సరాల వయసులో మృతి

- ఉస్మానియాలో తొలి డాక్టరేట్ పొందిన దళిత మహిళ
- డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవిత చరిత్రను తెలుగులోకి మార్చిన ఘనత డాక్టర్ విజయభారతి
- సమాజ చైతన్యం కోసం భర్త బొజ్జ తారకంతో కలిసి అనేక రచనలు చేశారు
- దళిత సమాజంలో తొలి మహిళ లెక్చరర్‌గా సేవలందించిన ఘనత ఆమెకు దక్కుతుంది
- భౌతిక కాయాన్ని పరిశోధన నిమిత్తం నేడు గాంధీ మెడికల్ కళాశాలకు అప్పగింత

**కంటోన్మెంట్–నవభూమి :**ప్రముఖ రచయిత సంఘ సేవకురాలు దళిత ఉద్యమాల్లో కీర్తి కెరటం డాక్టరేట్ పొందిన తొలి మహిళ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవిత చరిత్రను అంశాలవారీగా రచన చేసి న డాక్టర్ బొజ్జ విజయభారతి శనివారం అనారోగ్యంతో మృతి చెందారు . వారం రోజుల క్రితం సనత్ నగర్ లోని రెనోవ ఆసుపత్రిలో వైద్యం కోసం చేరారు . కానీ ఆమె తిరుగు రాని లోకానికి వెళ్లారు . డాక్టర్ విజయభారతి ప్రముఖ సంఘ సేవకులు పౌర హక్కుల నేత న్యాయవాది రచయిత బొజ్జతారకం సతీమణి వారికి ఒక కుమారుడు ఒక కుమార్తె ఉన్నారు కుమారుడు సీనియర్ ఐఏఎస్ ఆఫీసర్గా తెలంగాణలో విధులు నిర్వహిస్తున్నారు . కుమార్తె డాక్టర్ గా అందిస్తున్నారు . బొజ్జతారకం 2016లో అనారోగ్యంతో మృతి చెందారు . అప్పటినుండి కూడా డాక్టర్ విజయభారతి తన రచనలు కొనసాగిస్తున్నారు. తెలుగు నాట అంబేద్కర్ భావజాలాన్ని, మహాత్మా ఫూలే సంస్కరణ ఉద్యమాలను ప్రచారం చేసేందుకు వాళ్ళ జీవిత చరిత్రలను రాసి మనలో స్ఫూర్తిని నింపారు. ఇంకో రకంగా చెప్పాలి అంటే అంబేద్కర్ ని దళిత బహుజన వర్గాల వారికి ఈజీగా అర్థమయ్యే విధంగా తెలియ చెప్పినారు. 84 ఏళ్ల వయసులో కూడా నిత్యం సాహిత్య సంబంధ పనులు పెట్టుకోవడం నిజంగా ఆవిడ నిరంతర కృషికి నిదర్శనం. ఒకవైపు తారకం ముద్రిత, అముద్రిత రచనలను ఒంటి చేత్తో అచ్చు వేస్తూ కొత్త తరానికి అందిస్తున్నారు. ఆధిపత్య కులాలవాండ్లు ప్రధానంగా బ్రాహ్మణులు తెలుగు అకాడమీలో, ఉస్మానియా వర్సిటీ లో (ఖండవల్లి మినహా) రాజ్యమేలుతున్న కాలమది. తెలుగు అకాడెమీలో సాహిత్య కోశం%అ%తయారు చేసి ఇప్పుడు ఎక్కడా దొరకని సమాచారాన్ని తెలుగువారికి శాశ్వతంగా అందించినారు. మరోవైపు పురాణాల్లోని అంశాలను దళిత బహుజన జనులు ఎట్లా విమర్శనాత్మక దృష్టితో చూడాలో ఒక దృష్టి కోణాన్ని అందించారు. ఆవిడ దక్షిణాంధ్ర వాంగ్మయం మీద ఉస్మానియా యూనివర్సిటీ నుంచి పీహెచ్డీ పట్టాను 1967 లో అందుకున్నారు. నిజానికి ఉస్మానియా నుంచి తెలుగు సాహిత్యంలో తొలి పీహెచ్డీ పట్టా అందుకున్న మహిళగా కూడా రికార్డుల్లోకి ఎక్కాల్సి



ఉండిండే. కానీ ఉస్మానియా యూనివర్సిటీలోని బ్రాహ్మణ ఆధిపత్య ఆచార్యులు ఆమె పిహెచ్డి సబ్మిట్ చేసిన రెండేళ్ల తర్వాత గాని అవార్డు చేయలేదు. ఎందుకంటే యూనివర్సిటీ నుంచి ఒక దళిత మహిళ తొలి పీహెచ్డీ తీసుకున్నట్లయితే ఆది తమకు అవమానంగా భావించారేమో. హేమలత అనే మరో స్కాలర్ ఆ తర్వాత పిహెచ్డి సబ్మిట్ చేస్తే ఆమెది ఆమోదించిన తర్వాత, ఆమెకు పట్టా ప్రధానం చేసిన తర్వాత రెండో మహిళగా విజయభారతి కి 1967 ఆ ప్రాంతంలో పీహెచ్డీ పట్టా ప్రదానం చేశారు. ఇవి మాత్రమే కాకుండా చాలా బ్రాహ్మణాధిపత్య సంగతులు, కుటుంబ సంగతులు నిజామాబాదులో తొలి ఉద్యోగము, అసెంబ్లీ లో రచ్చ కెక్కిన తెలుగు అకాడెమీ రాజకీయాలు గురించి ఆత్మకథలో వివరంగా రాసుకున్నారు.విజయ భారతి తల్లి వైపు తాత గొల్ల చంద్రయ్య, తండ్రి బోయి భీమన్న ( విజయ భారతి తాత,) పల్లియదాసు ఇద్దరూ దళితుల విద్య పట్ల అత్యంత శ్రద్ధ వహించిన వారు. ఇద్దరికీ సాహిత్యం అంటే మక్కువ. బోయి భీమన్న రచయితగా సాహితీవేత్తగా కవిగా అందరికీ తెలిసిన వాడే. వీరి స్ఫూర్తి బోయి విజయభారతి కి సాహిత్య రంగంలోకి తీసుకొని వచ్చిందని చెప్పవచ్చు. విజయభారతి విద్యాభ్యాసం రెండు తెలుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రదేశాల్లో జరిగింది. మొదట రాజోలులో ఆ తరువాత నాన్న బోయ భీమన్న మద్రాసు ఆంధ్రప్రభ పత్రికలో పనిచేస్తుండడంతో అక్కడ కొన్ని రోజులు, ఆ తర్వాత మళ్లీ రాజోలులో ఆ తర్వాత కాకినాడలో పియుసి, ఆంధ్ర ప్రదేశ్ అవతరణ తర్వాత భీమన్న హైదరాబాదులో ఉద్యోగరీత్యా రావడముతో కోటి మహిళా కళాశాలలో డిగ్రీ చదివారు. అనంతరం ఉస్మానియా విశ్వవిద్యాలయంలో తెలుగులో ఎమ్మే, పీహెచ్ డీ చేశారు. కొన్ని నెలలు అబిడ్స్ లోని రోజరీ కాన్వెంట్లో తెలుగుని బోధించిన విజయభారతి ఆ తర్వాత నిజామాబాద్ గిరిరాజ్ కాలేజీలో స్థాపన కాలము నుంచి దాదాపు 11 ఏండ్లు అంటే 1967 నుంచి 1978 వరకు తెలుగు శాఖ అధ్యక్షురాలిగా, కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ గా పనిచేశారు. అదే సమయంలో న్యాయవాది బొజ్జతారకం తో వివాహం, దీనితో ఆయన కాకినాడ లో నుంచి తన ప్రాక్టీస్ను నిజామాబాదుకు మార్చుకున్నారు. నిజామాబాదులో బొజ్జతారకం దళిత, విప్లవ విప్లవ రాజకీయాలతో, బిజీగా ఉండేవారు. నిజామాబాద్ తో తెలంగాణతో హైదరాబాద్ తో దాదాపు 65 ఏళ్ల అనుబంధానికి ఇవ్వాల తెరపడింది. సాహిత్య పరిశోధన, విమర్శ రంగాల్లో ఇంతటి మహనీయురాలకు తెలుగులో గౌరవం దక్కాల్సినంతగా దక్కలేదని చెప్పవచ్చు . డాక్టర్ విజయభారతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవిత చరిత్ర తో పాటు పురాణాలు కుల వ్యవస్థ పై అధ్యయనం చేసి మూడు వాల్యూమ్ గా రాశారు . దీనితోపాటు పౌర హక్కుల నేత బొజ్జ తారకం రచనలలో ఆమె సూచనలు సలహాలు చేశారు. హైదరాబాద్ బుక్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కూడా సేవలందించారు. వీటితోపాటు కుల సంఘాలు పౌర హక్కుల సంఘాలు ఏర్పాటు చేసిన అనేక సమావేశంలో ఆమె పాల్గొని సూచనలు సలహాలు ఇచ్చేవారు . ఆమె లేని లోటు ఎన్నటికీ తీరినది.

కుందన్ బాగ్ ఐఏఎస్ కోటర్స్ లో భౌతిక కాయం సందర్శన కోసం ఏర్పాటు అభిమానుల దర్శనం కోసం బేగంపేట కుందన్ బాగ్ లోని ఐఏఎస్ క్వార్టర్స్ తో సీనియర్ ఐఏఎస్ అధికారి రాహుల్ బొజ్జ నివాసం వద్ద అభిమానుల సందర్శనార్థం శనివారం ఏర్పాటు చేశారు. ఆదివారం ఉదయం 11 గంటల కు కుందన్ బాగ్ నుండి సికింద్రాబాద్ గాంధీ మెడికల్ కళాశాల వరకు ర్యాలీగా వెళ్లి ఆమె భౌతిక కాయాన్ని గాంధీ మెడికల్ కళాశాలకు పరిశోధన నిమిత్తం డాక్టర్ విజయభారతి కోరిక మేరకు అప్పగించనున్నారు .

# ఉల్లాసంగా.. ఉత్సాహంగా

**వరంగల్–నవ భూమి** కాకతీయ మెడికల్ కళాశాల (కేఎంసీ)లో కొనసాగుతున్న ఉత్కర్ష 24 వేడుకల్లో విద్యార్థుల సంబురాలు అంబరాన్నంటాయి. కేఎంసీలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేఎంసీ ప్రిన్సిపాల్ డాక్టర్ రాంకుమార్‌రెడ్డి, కళాశాల గత ప్రిన్సిపాల్స్ డాక్టర్ రమేశ్‌రావు, డాక్టర్ ఏఎన్ఆర్ లక్ష్మి, డాక్టర్ సంధ్యారాణి, కళాశాల 1967 బ్యాచ్ పూర్వ విద్యార్థి డాక్టర్ హనుమంతరావు హాజరయ్యారు. శుక్రవారం రాత్రి నిర్వహించిన ముగింపు వేడుకల్లో మాజీ ప్రిన్సిపాల్ డాక్టర్ రమేశ్‌రావు విద్యార్థులతో కలిసి డాన్స్ చేశారు. అనంతరం పోటీల్లో పాల్గొని విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేయడంతో వేడుకలు ముగిశాయి.



## మహాలక్ష్మి పథకం సబ్సిడీ ధ్రువపత్రాలు, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే









**మంచిర్యాల జిల్లా భీమారం ప్రతినిధి సెప్టెంబర్ 28 ( నవభూమి) :**భీమారం మండలం మరియు జైపూర్ మండల కేంద్రంలోని ప్రజా పరిషత్ కార్యాలయం నందు మండలంలోని ఇరవై గ్రామ పంచాయతీలకు సంబందించి అభయహస్తం ఆరు గ్యారంటీలలో భాగంగా మహాలక్ష్మి పథకం ఎల్ పీ జి గ్యాస్ సిలిండర్ల లబ్ధిదారులకు సబ్సిడీ దృవ పత్రాలు పంపిణీ కార్యక్రమంలో స్థానిక శాసన సభ్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి పాల్గొనీ లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ మరియు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుపరస్తున్న ఆరు గ్యారంటీల గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జి.సత్యనారాయణ, ఎంపీ ఓ శ్రీపతి బాపు రావు, తహసిల్దార్ వనజ రెడ్డి, కాంగ్రెస్ మండల నాయకులు రిక్కుల శ్రీనివాస్ రెడ్డి,ఫయాజ్, చేకూర్తి సత్యనారాయన రెడ్డి,విశ్వంబర్ రెడ్డి, పోడేటి రవి మరియు ఇతర నాయకులు, పంచాయతీ కార్యదర్శులు, లబ్ధిదారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

### ఆదివాసి గిరిజన విద్యార్థుల పట్ల

# నిర్లక్ష్యం వహిస్తున్న ప్రభుత్వ పంతుళ్లు

- ఏజెన్సీ ప్రాంతంలో సగం స్కూళ్లకు తాళాలు...
- ప్రభుత్వం మారిన బడి పంతుళ్ళ పని తీరు మారడం లేదు....
- ఇష్టారాజ్యంగా పాఠశాల విధులకు గైర్హాజర్..
- అంధకారంలో ఏజెన్సీ విద్యార్థుల బావిత్యం...










**బయ్యారం–నవభూమి :** తెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా విద్యాభివృద్ధికి ప్రాణాలికలు రచిస్తుంటే ఏజెన్సీ ప్రాంతంలో పనిచేసే కొంతమంది ప్రభుత్వ పంతుళ్ల పనితీరు, నిర్లక్ష్య వైఖరి వలన ప్రభుత్వ ఆశయం నీరు కారుతోందని ఏజెన్సీ ప్రజలు అంటున్నారు. రోజు రోజుకు ఏజెన్సీలో నివసించే ఆదివాసి గిరిజన విద్యార్థులకు విద్య అందని ద్రాక్షగా మారుతుందని విద్యార్థిణి విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారు. పూర్తి వివరాల్లోకి వెళితే బయ్యారం మండలం నారాయణపురం పాఠశాల ప్రధానోపాధ్యాయులు తన వ్యక్తిగత అవసరాలు నిమిత్తం పాఠశాలకు సెలవు పెట్టుకోగా ఆ పాఠశాలకు డిప్యూటేషన్ పై వెళ్తానన్న ఉపాధ్యాయుడు శ్రీను పాఠశాలకు వచ్చినట్లే వచ్చి మధ్యాహ్నం మిడ్ డే మిల్స్ కి ముందే వెళ్ళిపోయాడని స్థానికులు తెలిపారు. అదే విషయంపై ఉపాధ్యాయుడు శ్రీనుని వివరణ కోరగా మొదట నేను ఇక్కడే ఉన్నానని, ఇప్పుడే రామచంద్రపురం పాఠశాలలో ఉన్న ఉపాధ్యాయుడు బాలాజీకి రిపోర్టు ఇవ్వడానికి వెళ్లానని ఆ పాఠశాలలో బాలాజీ విధుల్లో ఉన్నట్లు తప్పుడు సమాచారం ఇచ్చారు. ఇదిలా ఉండగా రామచంద్రపురం గ్రామస్తులు బాలాజీ సార్ రెండు రోజుల నుంచి పాఠశాలకు రావడం లేదని తెలపడంతో అసలు విషయం అప్పుడే బయటపడింది. ఈ ఒక్క పంతులే రెండు పాఠశాలను మేనేజ్ చేస్తూ సదరు ఉపాధ్యాయులు విధులకు హాజరు కాకున్నా వచ్చినట్లు కవర్ చేస్తున్నాడు. ఇదే విషయాన్ని ఎంఈఓ దేవేంద్ర చారి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే వారు స్పందించి పూర్తి వివరాలు ఉపాధ్యాయుడు శ్రీనుని అడగ్గా నేను డిప్యూటేషన్ పై వెళ్లలేదని ఆ పాఠశాల ఉపాధ్యాయులు సమ్మయ్య ఒక గంట వెళ్లి పిల్లల్ని చూసుకోవాలంటే వెళ్లి వచ్చామని నాకు ఆ పాఠశాలకు ఎటువంటి సంబంధం లేదని సమాధానం ఇచ్చారు. అంతేకాకుండా రామచంద్రపురం పాఠశాల ఉపాధ్యాయుడు బాలాజీ పాఠశాలకు రాకున్నా వచ్చినట్లు కవర్ చేయాలని తీవ్ర ప్రయత్నం చేశాడు. అలాగే నర్సాపురం ప్రైమరీ పాఠశాలలకు ట్రాన్స్ఫర్ లపై వచ్చిన నూతన ఉపాధ్యాయులు లక్ష్మణ్ పాఠశాలకు 10 గంటలకు వచ్చి 12 గంటలకే వెళ్లిపోయారని పాఠశాల విద్యార్థిణి విద్యార్థులు చెప్పారు దాంతో పాటు గ్రామ పెద్దలు ఉపాధ్యాయుడు లక్ష్మణ్ న్ని ఎన్నిసార్లు మందలించినా పని తీరు మార్చుకోవడం లేదని, గతంలో కోమ్మవరం పాఠశాలలో కూడా ఇదే తంతు కొనసాగించారని స్థానికులు తెలిపారు. అలాగే సాంబ తండా పాఠశాల ఉపాధ్యాయురాలు రజిని విధులకు హాజరు కాలేదని తను పాఠశాలకు రాకపోతే కనీసం వేరే ఉపాధ్యాయున్ని పంపించాలని ఆలోచన కూడా ఉన్నతాధికారులకు లేదని స్థానికుల మండిపడ్డారు. ఇలాగే డిప్యూటేషన్ పై వచ్చే ఉపాధ్యాలందరూ విధులకు హాజరు కాకపోతే ఏజెన్సీలో చదువులు నానాటికి కుంటు పడుతున్నాయని ఆదివాసి గిరిజనులు ఆందోళన చెందుతున్నారు. పాఠశాలలో కాలక్షేపం, సమయపాలన, డే బై డే, చేసే ఉపాధ్యాయులను నిలదీయాలని మాట్లాడుకుంటున్నారు. ఇకనైనా సంబంధిత మండల, జిల్లా విద్యాశాఖ అధికారులు ఏజెన్సీలో విధులు నిర్వహించే ఉపాధ్యాయుల పనితీరుపై ఎప్పటికప్పుడు ఆరా తీయాలని, ఏజెన్సీ పాఠశాలలపై దృష్టి పెట్టి ఆదివాసి గిరిజనుల విద్యార్థుల విద్యను మెరుగుపరచాలని మండల ప్రజలు కోరుతున్నారు...

# డిడిసిసిబి డైరెక్టర్‌గా ఎన్నిక కావడం హర్షణీయం

- వికారాబాద్ జిల్లాలోని శివరెడ్డి పేట సహకార సంఘం మాజీ అధ్యక్షులు
- రైతుల భక్షాన్ని నిలిచే వ్యక్తి కిషన్ నాయక్



**వికారాబాద్ సెప్టెంబర్ 28 నవ భూమి జిల్లా ప్రతినిధి :** సుదీర్ఘకాలం శివారెడ్డి పెట్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులుగా పని చేసి వికారాబాద్ ప్రాంతంలోని అధునాతనకరమైన భవనాన్ని నిర్మించి సహకార సంఘానికి సంఘానికి లాభాల బాటలో నడిపించిన కిచెన్ నాయక్ ను డిసిసిబి డైరెక్టర్గా నియమించడం పట్ల రైతులకు మేలు జరుగుతుందని భావించి ప్రభుత్వం జిల్లా కేంద్ర సహకార బ్యాంకు డైరెక్టర్ గా నియమించడం పట్ల మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎర్రవల్లి జాఫర్ జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు సర్ఫరాజ్ నవాజ్ శుక్రవారం డిసిసిబి డైరెక్టర్ కిషన్ నాయక పుష్ప కుచాలతో శాలువాలతో ఈ సందర్భంగా కిషన్ నాయక్ మాట్లాడుతూ రైతు సమస్యలు పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఆయన అన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే రెండు లక్షల రూపాయల రుణమాఫీ దసరా కానుకగా రైతు భరోసా ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు డిసిసిబి డైరెక్టర్ పదవికి న్యాయం చేస్తానని రైతులకు అందుబాటులో ఉంటారని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# రాష్ట్రస్థాయి ఉపన్యాస పోటీలో పాల్గొన్న కల్వరాల విద్యార్థులు, అభినందించిన ఉపాధ్యాయులు



**వీపనగండ్ల, సెప్టెంబర్ 29 నవభూమి :** వారధి ఫౌండేషన్ శిక్ష అభియాన్ వారి ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయిలో నిర్వహిస్తున్న చిన్న కుటుంబాలు ఆవశ్యకత అనే అంశం పైన ఆన్లైన్ పద్ధతిలో ఉపన్యాస పోటీలు నిర్వహించడం జరిగింది. జిల్లా స్థాయిలో నిర్వహించిన ఆన్లైన్ ఉపన్యాస పోటీ లో కల్వరాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి విద్యార్థులు రిషిత సుమేరా భవిష్య పాల్గొని రాష్ట్రస్థాయి ఆన్లైన్ పోటీ పరీక్షకు అర్హత పొంది శనివారం నిర్వహించిన రాష్ట్రస్థాయి ఆన్లైన్ పరీక్ష లో పాల్గొన్నారు. రాష్ట్రస్థాయి ఉపన్యాస పోటీకి ఎంపికైన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు రాజ వర్ధన్ చారి, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి, జితేందర్ గౌడ్, బలరాం మరియు పాఠశాల సిబ్బంది విద్యార్థులకు అభినందనలు తెలిపారు రాష్ట్రస్థాయిలో విజేతలు కావాలని కోరారు.

# ఎస్‌జిఎఫ్ మండల స్థాయి క్రీడా పోటీల్లో సత్తా చాటిన కల్వరాల జెడ్ పిఎస్‌హెచ్ పాఠశాల విద్యార్థులు



**వీపనగండ్ల సెప్టెంబర్ 29 నవభూమి :** వీపనగండ్ల మండల కేంద్రంలో శుక్రవారం జరిగిన ఎస్ జి ఎఫ్ మండల స్థాయి ఆటల పోటీలలో కల్వరాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అండర్ -14 విభాగంలో ఖో-ఖో, వాలీబాల్, కబడ్డీ పోటీలలో ద్వితీయ స్థానం అదేవిధంగా అండర్- 17 విభాగంలో కబడ్డీ కోకో వాలీబాల్ లో బాలికలు ద్వితీయ స్థానంలో బహుమతులు సాధించినందుకు ఫిజికల్ డైరెక్టర్ శ్రీకాంత్ ను సహచర ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాజ వర్ధన్ చారి, బలరాం, జితేందర్ గౌడ్, బక్కన్న, మధుసూదన్ గుప్తా, నిరంజన్ ,కళావతి, మన్యం, గోపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన దుద్దిల్ల శ్రీనుబాబు

**కాటారం,సెప్టెంబర్ 28 నవభూమి ప్రతినిధి:** కాటారం మండలం లోని శంకరాంపల్లి గ్రామానికి చెందిన అంగజాల బుచ్చయ్య ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు సోదరుడు, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్ల శ్రీనుబాబు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసాడు. కుటుంబానికి పార్టీ అండదండలు ఉంటాయని తెలుపుతూ కుటుంబ సభ్యుల గుండెల్లో ధైర్యాన్ని నింపాడు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకార్యకర్తలు, నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ పాలనలో తెలంగాణ ఉద్యమకారులను మరిచిరి

# కాంగ్రెస్ పాలనలో ఉద్యమకారులకు తగిన గుర్తింపు








**వీపనగండ్ల సెప్టెంబర్ 29 నవభూమి :**హైదరాబాదు పెరేడ్ గ్రౌండ్ సమీపంలో హరిహర కళ భవన్ లో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఉద్యమకారుల ఫోరం ఆత్మీయ సమ్మేళనంలో వనపర్తి జిల్లా చిన్నంబావి మండలం నుండి తెలంగాణ ఉద్యమకారులుగా శ్రీనివాస్, తిరుపతి, లక్ష్మాజి, శివాజీ లు పాల్గొన్నారు. ఈ సమావేశంలో పలువురు నాయకులు పాల్గొని ప్రసంగించారు. గత ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులను విస్మరించిందని నేడు కాంగ్రెస్ ప్రజా పాలనలో ఉద్యమకారులకు తగిన గుర్తింపునిచ్చి, వారి సంక్షేమానికి ప్రభుత్వం పాటుపడాలని, ఉద్యమకారుల ప్రత్యేక సంక్షేమ సంఘం ఏర్పాటు చేసి ఉద్యమకారులను ఆదుకోవాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశానికి బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం, కాంగ్రెస్ నాయకులు వెన్నెల గద్దర్, రాష్ట్ర ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు చీమర్ల శ్రీనివాస్, రాష్ట్ర మహిళా సంఘం అధ్యక్షురాలు జ్యోతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నూతన డిసిసిబి డైరెక్టర్ కిషన్ నాయక్ ని సన్మానించిన

# వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్

**వికారాబాద్ సెప్టెంబర్ 28 నవ భూమి జిల్లా ప్రతినిధి :** వికారాబాద్ జిల్లాకు నూతనంగా నియామికులైన డిసిసిబి డైరెక్టర్ కిషన్ నాయక్‌లిని లివికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్‌లితన చాంబర్లో శాలువా పూలమాలతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా చైర్ పర్సన్ గారు మాట్లాడుతూ శివరెడ్డిపేట పిఏసిఎస్ చైర్మన్ గా కిషన్ నాయక్ రైతుల పట్ల చేసిన సేవలు అమోఘమని, ఎంతోమంది అర్హులైన రైతులకు రుణాలు ఇప్పించి రైతుల ఎదుగుదలకు సహకరించారని అన్నారు. అలాగే కిషన్ నాయక్ చైర్మన్ గా ఉన్న సమయంలోనే వికారాబాద్ పట్టణంలో పి ఏ సి ఎస్ బిల్డింగ్ నిర్మించి..అద్దెల రూపంలో పిఏసిఎస అదనపు ఆదాయం వచ్చేలా చేయగలిగారని అన్నారు. డి సి సి బి డైరెక్టర్ పోస్టుకు కూడా అంతకంటే ఎక్కువ న్యాయం చేయగలుగుతారని అన్నారు.ఈ కార్యక్రమంలో వికారాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రామచంద్ర రెడ్డి, నాయకులు మాలే లక్ష్మణ్ గుప్తా, సామ ప్రభాకర్ రెడ్డి, జగన్, దీపు, రాకేష్, సందీప్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పర్యావరణ పరిరక్షణే తన బాధ్యత

◆ కలుషిత వాతావరణం వల్ల పర్యావరణానికి హాని

సైకిల్ యాత్ర చేస్తూ కొల్చారం చేరుకున్న చార్లెస్

**నర్సాపూర్ నవభూమి:** పర్యావరణ పరిరక్షణే తన బాధ్యతగా . తమిళనాడు రాష్ట్రంలోని సమ్మక్కల్ జిల్లా కేంద్రానికి చెందిన అంబూ చార్లెస్ 66 ఏళ్ల వయసులోనూ అలుపెరుగని పయనం సాగిస్తున్నారు. పర్యావరణానికి హాని కలగడం వల్ల కలిగే అనార్థాల గురించి. పర్యావరణాన్ని బాధ్యతగా ప్రతి ఒక్కరు మొక్కలు నాటుతూ కలుషితమైన వాతావరణాన్ని దూరం చేయవచ్చని ప్లాస్టిక్ వాడటం వలన భవిష్యత్తులో మానవ మనుగడకు ఆటంకాలు ఏర్పడతాయని పర్యావరణాన్ని రక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యతగా ముందుకెళ్లాలని కలుషిత వాతావరణం వల్ల ప్రస్తుతం ఓజోన్ పొర దెబ్బతిని వసంత ఋతువు, గ్రీష్మ రుతువు వర్ష ఋతువు శరదృతువు తదితర ఋతువులు వ్యత్యాసాలు ఏర్పడటం వల్ల పర్యావరణ సమతుల్యం దెబ్బతిని విపత్తులకు దారితీస్తాయని అన్నారు. పర్యావరణానికి కాపాడటమే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ విస్తారంగా మొక్కలు నాటినప్పుడే పర్యావరణాన్ని కాపాడిన వాళ్ళమవుతామని అన్నారు దేశవ్యాప్తంగా సైకిల్ యాత్ర చేపట్టారు. తిరిగే అన్నిచోట్లా ప్రజలతో పాటు పాఠశాలల విద్యార్థులకు పర్యావరణంపై అవగాహన కల్పిస్తున్నాడు, సైకిల్‌యాత్ర చేస్తూ శని వారం కొల్చారం వచ్చిన ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎంఏ (సోషియాలాజి ) చదివిన తాను తన వంతుగా ఏదైనా చేయాలని 2005 ఏప్రిల్ 22 న దేశ వ్యాప్తసైకిల్ యాత్ర చేపట్టానన్నారు. ఇప్పటివరకు 20 రాష్ట్రాల్లో 3 వేల కిలోమీటర్లకు పైనే ప్రయాణం చేసినట్లు తెలిపారు. విభిన్న భాషలకు చెందిన వారు తనను వో ఆదరిస్తున్నారని,పర్యావరణంపై తాను చేస్తున్న ప్రచారానికి విశేష స్పందన లభిస్తుందన్నారు. ఏడుపాయల టి జంక్షన్ వద్ద పర్యావరణ పరిరక్షణ పై ఆయా దుకాణాల యాజమాన్యంకు అవగాహనా కల్పించారు. కేరళ నుండి జమ్మూ కాశ్మీర్ వరకు హైదరాబాద్ మీదుగా మెదక్ చేరుకున్న అన్బు చార్లెస్ నాగ్ పూర్ వెళ్ళనున్నట్టు తెలిపారు.



# మైనర్ బాలికపై అత్యాచారం చేసిన ఘటనలో నిందితుడి అరెస్ట్



**కొమరం భీమ్ అసిఫాబాద్ జిల్లా నవ భూమి న్యూస్ :** అసిఫాబాద్ మండలంలోని ఒక గ్రామంలో నిన్న అనగా తేదీ 27.09.2024 రోజున సాయంత్రం అందాజా నాలుగున్నర గంటలకి మైనర్ బాధితురాలు ప్రభుత్వ స్కూల్ నుండి ఇంటికి తిరిగి వస్తున్న క్రమంలో అదే గ్రామానికి చెందిన బొమ్మెన సాగర్ తండ్రి.బాలేష్ వయసు.28 సంవత్సరాలు అను అతను మైనర్ బాధితురాలని అడ్డగించి, ఆమెకి మాయ మాటలు చెప్పి తన ఇంట్లోకి తీసుకొని పోయి అత్యాచారం చేసినాడు, ఇట్టి విషయాన్ని బాధితురాలు తన తల్లిదండ్రులకు చెప్పగా బాధితురాలు తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిందితుడిపై సెక్షన్ 65 (1) ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేయడం జరిగినది, ఈరోజు ఉదయం బూరుగూడ క్రాస్ రోడ్ వద్ద నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్ తరలించనైనది.

# విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి


## కాటారం డీఎస్పీ జి.రామ్మోహన్ రెడ్డి

## మోడల్ స్కూల్‌లో బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు సత్కారం

**కాటారం,సెప్టెంబర్ 28 నవభూమి ప్రతినిది,:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని గంగారం మోడల్ స్కూల్ లో ఇటీవలే బదలీ అయిన ఉపాధ్యాయులకు పూర్వ విద్యార్థులు,పాఠశాల యాజమాన్యం కలిసి ఘనంగా శాలువాలతో సత్కరించారు.పూర్వ విద్యార్థులు,స్కూల్ యాజమాన్యం కలిసి బదిలీ అయిన ఉపాధ్యాయులకు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాటారం డిఎస్పి రామ్మోహన్ రెడ్డి హాజరయ్యారు.ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించ వచ్చునని,చెడు వ్యసనాలకు బారిన పడి ఉన్నత భవిష్యత్తును కోల్పోకూడదని వారి సందేశాన్ని ఇచ్చారు.మోడల్ స్కూల్ వారి ఆహ్వానాన్ని మన్నించి వచ్చిన డిఎస్పీ ని పూర్వ విద్యార్థులు,మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు,పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.







## యువత చదువుతో పాటు

# క్రీడల్లో కూడా రాణించాలి

- డిపిఎల్-9 మెగా క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం
- యూత్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధన్వాడలో మెగా క్రికెట్ టోర్నమెంట్
- ముఖ్య అతిథిగా హాజరై టోర్నమెంట్ ప్రారంభించిన ఐటీ శాఖ మంత్రి సోదరుడు దుద్దిల్ల శ్రీనుబాబు









**కాటారం,సెప్టెంబర్ 28 నవభూమి ప్రతినిధి :** కాటారం మండలం దన్వాడ గ్రామంలో యూత్ కాంగ్రెస్ అధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీపాద స్మారక డీపీల్ – 9 మెగా క్రికెట్ టోర్నమెంట్ ను ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు సోదరుడు,శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్ల శ్రీను బాబు శనివారం మధ్యాహ్నం ప్రారంభించాడు.యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని అందుకు వారి తల్లి దండ్రులు కూడా సహకరించాలని శ్రీను బాబు కోరారు.క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగించడమే కాకుండా వ్యక్తిత్వాన్ని పెంపొందిస్థాయని తెలిపారు.యువత చెడు అలవాట్లకి దూరంగా ఉండి చదువు లోనే కాకుండా క్రీడల్లోను ఉన్నత శిఖరాలని అధిరోహించి తమ తల్లిదండ్రులు మరియు మన ప్రాంతం గర్వపడేలా కష్టపడలని సూచించారు.క్రీడల వలన మానసిక ఒత్తిడిని తగ్గించే అవకాశం ఉంది కావున అందరు సాధ్యమైనంత వరకు ఏ క్రీడలో అయిన రోజులో కొంత సమయం కేటాయిస్తే ఆరోగ్యవంతంగా జీవించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు,మహిళా కాంగ్రెస్ పార్టీ,యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, విద్యార్థులు,క్రీడాకారులు,తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ ఆలయ ప్రాంగణంలో

# అభివృద్ధి పనులు



**నర్సాపూర్ నవభూమి :** కొల్చారం మండల కేంద్రంలోని హనుమాన్ దేవాలయం ప్రాంగణంలో ఆలయం చుట్టూ మరమ్మత్తులకు గ్రామస్తుల సమిష్టి నిర్ణయంతో పనులను చేపట్టారు. హనుమాన్ మందిరంలోని ఆంజనేయ స్వామి దర్శనానికి వెళ్లే భక్తులకు ఆలయ ప్రాంగణంలో పనికిరాని మొక్కలు విపరీతంగా పెరగడంతో ఆలయ ప్రాంగణం ఇబ్బందికరంగా ఉండడంతో గ్రామస్తులంతా సమన్వయంతో శాశ్వత పరిష్కారం చేపట్టాలని ఉద్దేశంతో గ్రామస్తులందరూ ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా చందాలు వేసుకొని ఆలయ ప్రాంగణం చుట్టూ మరమ్మత్తు పనులను చేపట్టారు. ఆలయం ముందు భాగంలో మట్టితో చదును చేసి పూజకు అవసరమయ్యే మొక్కలను నాటారు . ఈ కార్యక్రమంలో గ్రామస్తులు దేవన్న శేఖర్, జి మహేశ్వర్ రెడ్డి, జి రాజిరెడ్డి, నింగోల చెన్నయ్య, పెద్దపురం అశోక్, రమేష్, ఆకుల సిద్దిరాములు, సంజీవరావు,ఆశన్న శ్రీశైలం , చౌరి చిన్న రాములు, కమ్మరి దశరథం, చౌరి భాస్కర్, సంతోష్ ప్రశాంత్,తదితరులు పాల్గొన్నారు.

